ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 262

పేజీలు : 5 వెల రూ. 2/-

ఆదివారం
19 అక్టోబర్ 2025

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## బీసీ బంద్.. ఎక్కడి బస్సులు అక్కడే..

సాయంత్రం వరకూ డిపోలకే పరిమితం!

బస్ డిపోల ముందు నిరసనల వెల్లువ





2 లో

# పాపాల పుట్ట పగులుతోంది

- గత పాలకుల అవినీతి, అక్రమాలను వారి కుటుంబ సభ్యులే బయటపెడుతున్నారు
- టీజీపీఎస్సీ ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్నాం
- తల్లిదండ్రుల బాగోగులు చూడకుంటే వేతనంలో కోత
- 10-15% వారి ఖాతాల్లో వేస్తాం
- గ్రూప్-2 అధికారుల నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి

2 లో



## సనాతనులతో కలిసి తిరగొద్దు..

- ఆరెస్సెస్, సంఘ్ పరివార్‌లతో జాగ్రత్త: సీఎం సిద్ధ రామయ్య
- ప్రజలకు కర్ణాటక కాంగ్రెస్ సీఎం సిద్ధ రామయ్య హెచ్చరిక



2 లో

## ధంతేరాస్‌కు ధరల సెగ..

- భారీగా తగ్గిన బంగారం అమ్మకాలు
- కానీ, 40 శాతం పెరిగిన వెండి విక్రయాలు



2 లో

# మూడు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ

కేంద్ర, రాష్ట్ర పాలకులు దిగిరాక తప్పదు

బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు

ఎంపీ, బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య

2 లో



# పాపాల పుట్ట పగులుతోంది

ఏఎం న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 18 :
గతంలో పాలకులు ఏ విధంగా దోపిడీ, అవినీతి చేశారో.. వారి కుటుంబసభ్యులే చెబుతున్నారు... ఆ కుటుంబ పాపాల పుట్ట పగులుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు వారంతా క్షేత్రస్థాయిలో సెంటిమెంటు రగిల్చి బతకాలనుకుంటున్నారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయలేదన్నారు. ప్రజాపాలనలో కొలువుల పండగలో భాగంగా హైదరాబాద్ శిల్పకళా వేదికలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రూప్–2 నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "జీవితంలో పుట్టినరోజు ఎంత ముఖ్యమో...ఉద్యోగ నియామక రోజూ అంతే. నియామక పత్రం అంటే నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల బాధ్యత, భవిష్యత్తు అప్పగిస్తున్నట్లు. కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న గ్రూప్–2 ఉద్యోగులు రానున్న 35 ఏళ్ల పాటు రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి. తెలంగాణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలి. దీపావళికి 48 గంటల ముందే ఉద్యోగాలు పొందిన వారి తల్లిదండ్రులు, కుటుంబాల కళ్లల్లో వెలుగులు నింపేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం.
సోషల్ మీడియాతో బురదజల్లే యత్నం.. పదేళ్లు పరిపాలన చేసిన వారు కేసులు వేస్తూ నియామకాలకు అడ్డుపడుతున్నారు. అడ్డగోలుగా సంపాదించిన సొమ్ముతో సోషల్ మీడియాలో పెట్టుబడులు పెట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఫాంహౌస్‌లో ఎకరానికి రూ.కోటి పండించే విద్యను తెలంగాణ రైతులకు ఆనాటి పాలకులు ఎందుకు నేర్పలేదు. అప్పటి ప్రభుత్వంలో సీఎం, ఐటీ, ఆర్థిక, పంచాయతీరాజ్ శాఖల మంత్రులుగా ఎవరున్నారు? ఇప్పుడు ఆర్థిక, స్పీకర్, కార్మికశాఖ మంత్రిగా ఎవరున్నారు? గ్రామీణ ప్రాంతాలు, దళిత వాడల్లో పెరిగిన వారు అధికారంలో ఉన్నారు. సీతక్క, కొండా సురేఖ ప్రభుత్వంలో భాగస్వాములై ఉన్నారు. కానీ అప్పట్లో కరీంనగర్ పార్లమెంటు స్థానంలో ఓడిన పెద్దాయనకు ప్రణాళిక విభాగం వైస్‌ఛైర్మన్‌గా, ఎంపీగా ఓడిన మరొకరికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. 2017 గ్రూప్–2 తర్వాత 2023 వరకు మరో నోటిఫికేషన్ రాకపోవడానికి కారణం ఏమిటి? ఉమ్మడి రాష్ట్రంలో 2011లో గ్రూప్–1 నోటిఫికేషన్ వస్తే.. 2025లో ప్రకటన ఇచ్చి 20 రోజుల క్రితం 562 మందికి నియామకపత్రాలిచ్చాం. గత పాలకులు పరీక్షలు నిర్వహించలేదు. ప్రశ్నపత్రాలు పల్లీ, బఠాణీల్లా అమ్ముతున్నా పట్టించుకోలేదు. గురుకులాలు, వసతి గృహాల్లో కలుషిత ఆహారం తింటే పైశాచిక ఆనందం పొందుతున్నారు.
మట్టిలో మాణిక్యాలను టీజీపీఎస్సీ ద్వారా వెలికితీసి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంది. గ్రూప్–1 పరీక్షల సందర్భంగా ఎన్నోరకాల చిక్కులు సృష్టించారు. చౌకబారు విమర్శలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కో ఉద్యోగానికి రూ.2–3 కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. ఎంపికైన నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు "మాకు గుడిసే లేదు. కోటి ఎప్పుడైనా చూశామా అని కంటతడి పెట్టుకున్నారు'. చిక్కుముళ్లు విప్పాలన్న సంకల్పంతో అడ్డంకులు అధిగమించి ఇదే వేదికగా నియామక పత్రాలు అందించాం. గ్రూప్–1లోని అభ్యర్థులు గ్రూప్–2లోనూ ఎంపికయ్యారు. గ్రూప్–2లో తదుపరి ర్యాంకులు వచ్చిన వారు ఉద్యోగాలు కోల్పోకుండా..తొలుత గ్రూప్–1 నియామకాలు పూర్తిచేశాం. ఆ తరువాతే గ్రూప్–2 ఇస్తున్నాం. త్వరలో గ్రూప్–3 నియామకాలు చేపడతాం. ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాది 60 వేల ఉద్యోగాలిచ్చాం.
సొంతూరును అభివృద్ధి చేసుకోవాలి
ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా తల్లిదండ్రుల బాగోగులు చూడకుంటే ప్రతినెలా 10–15 శాతం వేతనం కోతపెట్టి వారి ఖాతాల్లో వేస్తాం. దీనికి సంబంధించి త్వరలో చట్టం తెస్తాం. దీని ముసాయిదాను కొత్తగా సచివాలయంలో చేరుతున్న ఏఎస్‌వోలతో



రాయిస్తాం. ఇందుకోసం వారితో కమిటీ వేయాలని సీఎస్‌ను ఆదేశిస్తున్నా. ఉద్యోగాలు వచ్చిన తరువాత పెళ్లిచేసుకుని వెళ్లే ఆడబిడ్డలు అత్తమామల్ని చూసుకోవాలి. అత్తగారింటికి వెళ్లినా అమ్మానాన్నల బాగోగులు పట్టించుకోవాలి. ఇక అబ్బాయిలకు కట్నాలు, కార్లు వస్తాయి. అత్తమామలు తీపి అవుతారు.. అమ్మానాన్నలు చేదవుతారు. అందరూ తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాలి. మీరు అధికారులైతే.. వారంతా రక్తం, శ్రమతో మిమ్మల్ని భుజాలపై మోశారు. మీ తల్లిదండ్రుల్ని మరవొద్దు. సహాయం కోసం మీ ఎదురుగా పేదలు నిలబడితే.. ఆ స్థానంలో మీ తల్లిదండ్రుల్ని ఊహించుకుని నిర్ణయాలు తీసుకోవాలి. సొంతూరును అభివృద్ధి చేసుకోవాలి" అని సీఎం ఉద్బోధించారు.
తెలంగాణలో పదేళ్లు అధికారం చెలాయించి..నిరుద్యోగ సమస్య పరిష్కరించలేదు. నిజాం నవాబుతో పోటీపడి, అల్లుడిని అంబానీని బిడ్డను బిర్లాను చేయాలని కలలు కంటూ పదేళ్లు పరిపాలించారు. నిద్రపోయేముందు గుండెల మీద చేయిపెట్టుకొని ఆత్మ బలిదానాలతో సాధించిన తెలంగాణ లక్ష్యం ఏమిటో ఆలోచించి ఉంటే.. ఈ నియామకాలు ఏడెనిమిదేళ్ల క్రితమే జరిగేవి.

# బంద్ ఫర్ జస్టిస్ విజయవంతం

### రచ్చ శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

ఏఎం న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 18 :
బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ చెప్పారు. అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసింది. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్ల పాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9 వ షెడ్యూల్‌లో చేర్చారు. తెలంగాణలో కూడా కేసీఆర్ ఒక సారి సర్వేచేశారు. బీసీ కమీషన్ వేశారు. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదు. ఈ ప్రభుత్వం కూడా పేరుకు కమీషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదు.. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక. 52 శాంతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారు. బీసీలు మేమెంతో మాకంత కావాలి. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో ఉన్నాం. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ఆ కుటుంబం వారికే అధికారం దక్కుతుంది. కుటుంబమే ఏలుతుంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటినుండి ఒక్క బీసీ, ఒక గిరిజన ముఖ్యమంత్రి కాలేక పోయారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8 మంది మంత్రులుండాలి.. కానీ ముగ్గురున్నారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవి. బీసీల పట్ల ముసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు.




తెలంగాణలో బీసీని సీఎం చేస్తా అని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ గారు. మోడీ గారి క్యాబినెట్ లో 27 మంది OBC మంత్రులు ఉన్నారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ గారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జెఎసి. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారి. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లో కూడా రిజర్వేషన్లు వచ్చే వరకు ఆగదు. పాలించే శక్తి మాకు ఉంది. మేమెంతో మాకంత కావలసిందే. ఈ రోజు బీసీ జేఏసీ బంద్ విజయ వంతమైనది.

# బీసీ వర్గాల హక్కులు, 42 శాతం రిజర్వేషన్ల సాధికారత కోసం బిజెపి పార్టీ నిరంతర పోరాటం...




## – ఎంపీ ఈటెల రాజేందర్

ఏ యం న్యూస్ కూకట్పల్లి :
బీసీ వర్గాల హక్కులు, 42 శాతం రిజర్వేషన్ల సాధికారత కోసం బిజెపి పార్టీ నిరంతర పోరాటం చేస్తామని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధికారత కోసం తెలంగాణ బంద్ శనివారం విజయ వంతం అయింది. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధికారత కోసం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.
ఈ బంద్ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా లీగల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు, ఆర్టీసీ కార్మికులు, విద్యార్థులు, మహిళలు, బీసీ వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొని బంద్‌ను ఘనవిజయ వంతం చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కులు, 42 శాతం రిజర్వేషన్ల సాధికారత కోసం బిజెపి పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందనీ, బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం ఆగద నీ, సబ్బండ వర్గాల ప్రజల మద్దతుతో ఈ బంద్ చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని తెలిపారు. అలాగే, బీసీల ఐక్యత వర్ధిల్లాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కులగనలలో తప్పుడు లెక్కలు చూపించి, మోసపూరిత వాగ్దానాలు చేసి బీసీలను మోసం చేసింద



నీ ఇది గమనించి వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ధంతేరాస్‌కు ధరల సెగ..

ముంబై/న్యూఢిల్లీ, అక్టోబర్ 18:
ధంతేరాస్‌కు ధరల సెగ గట్టిగానే తాకింది. ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన ధరల కారణంగా బంగారం విక్రయాలు భారీగా పడిపోయినప్పటికీ వెండి అమ్మకాలు మాత్రం పెరిగాయి. ఈసారి ధంతేరాస్‌న ఆభరణాల అమ్మకాలు 15 శాతం వరకు పడిపోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి. బంగారం రికార్డు స్థాయి ధరల కారణంగా కొనుగోలుదారులు తక్కువ ధర కలిగిన వెండికి మొగ్గుచూపారు. దీంతో వెండి నాణేల అమ్మకాలు 35 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగినట్టు తెలుస్తున్నది. ధంతేరాస్ కారణంగా శనివారం మధ్యరాత్రి వరకు, అలాగే ఆదివారం కూడా ఆభరణాల స్టోర్లు తెరిచివుంచనున్నారు.
గడిచిన ఏడాదికాలంలో పదిగ్రాముల బంగారం ధర రూ.63 శాతం ఎగబాకి రూ.1.32 లక్షలకు చేరుకున్నది. ఏడాదిక్రితం ధంతేరాస్ రోజున గోల్డ్ ధర రూ.81,400గా ఉన్నది. అలాగే వెండి ధరలు 40 శాతం మేర అధికమయ్యాయి. అధిక ధరల కారణంగా కొనుగోలుదారులు 1–50 గ్రాముల బరువు కలిగిన నాణేలకు మొగ్గుచూపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యూవెల్లరీ డొమెస్టిక్ కౌన్సిల్(జీజేసీ) చైర్మన్ రాజేశ్ రోక్డే మాట్లాడుతూ..ఈ ఏడాది ధంతేరాస్ రోజున బంగారం అమ్మకాలు 10–15 శాతం వరకు తగ్గే అవకాశాలున్నప్పటికీ మొత్తం పండుగ బిజినెస్ మాత్రం రూ.50 వేల కోట్లను అధిగమించవచ్చన్నారు. మెట్రో నగరాలతో పోలిస్తే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో వెండి నాణేల సేల్స్ 35–40 శాతం వరకు పెరిగాయన్నారు. అమ్మకాలు పడిపోయినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం 20–25 శాతం వరకు పెరిగాయి.
టాప్‌గేర్‌లో వాహన అమ్మకాలు.. వాహన అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. ధంతేరాస్ కావడంతో అమ్మకాలు భారీగా పెరిగాయి. మారుతి సుజుకీ ఏకంగా 50 వేల యూనిట్లను ఒకేరోజు విక్రయించినట్టు తెలుస్తు న్నది. 41 వేల కార్లను ఈరోజు డెలివరీ చేసినట్టు కంపెనీ సీని యర్ ఉన్నతాధికారి పార్థో బెనర్జీ ఒకరు తెలిపారు. కంపెనీ చరిత్ర లో ఒకేరోజు ఇన్ని వాహనాలు డెలివరీ చేయడం ఇదే తొలిసారని ఆయన వ్యాఖ్యానించారు. ఇక విక్రయాలు 20 శాతం పెరిగాయని హ్యుం దాయ్ ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో వాహన ధరలు భారీగా తగ్గడంతో కొనుగోళ్లు భారీగా పెరిగాయి. వాహనాల తో పాటు టీవీలు కూడా అత్యధికంగా అమ్ముడయ్యాయి. 55 ఇంచు లు, అంతకంటే పెద్దవి కలిగిన టీవీలు ఈ నెల 1 నుంచి 17 వరకు 36 శాతం పెరిగాయని ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించాయి. ఆన్‌లైన్‌లో బంగారు, వజ్రాభరణాలనూ భారతీయులు కొనేస్తు న్నారు. ఫిక్కీ–డెలాయిట్ నివేదిక ప్రకారం 73 శాతం వినియో గదారులు ఈ–కామర్స్ వేదికల ద్వారా గోల్డ్, డైమండ్ నగలను కొనడం మొదలుపెట్టారని తేలింది. అమెజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ ఇండియా సేల్స్ నిరుడుతో పోల్చితే 96 శాతం ఎగబా కాయి. హాల్‌మార్క్ సర్టిఫికేషన్లు, బ్రాండ్ అస్యూరెన్స్‌లు వంటివి కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు.

# బీసీ బంద్.. ఎక్కడి బస్సులు అక్కడే..

ఏఎం న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 18 :
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యాచరణ సమితి పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌తో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపడంతో ప్రభుత్వ నిర్ణయం, పోలీసుల సూచనల మేరకు ఆర్టీసీ అధికారులు బస్సులను డిపోలకే పరిమితం చేశారు. రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు బస్ డిపోల ఎదుట బైఠాయించి, బీసీ ఉద్యమ నినాదాలతో హోరెత్తించారు. బంద్‌కు ఆర్టీసీ కార్మిక సంఘాలు తెలంగాణ మజ్దూర్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్, టీజేఎంయూ, ఎస్‌డబ్ల్యూయూ, ఐఎన్‌టీయూసీ కూడా మద్దతు తెలపడంతో బస్సులు పూర్తిస్థాయిలో డిపోల్లోనే నిలిచిపోయాయి. కొన్నిచోట్ల మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత బస్సులు డిపోల నుంచి బయటికి వచ్చినా.. ధర్నాలు, రాస్తారోకోలు, రహదారుల దిగ్బంధంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సాయంత్రం 4 గంటల నుంచి పాక్షికంగా.. 5 గంటల తర్వాత పూర్తిస్థాయిలో అన్ని బస్సులు బయటికి వచ్చాయి. బంద్‌తో చాలామంది ప్రయాణాలు వాయిదా వేసుకున్నారని, మధ్యాహ్నం నుంచి సాయంత్ర వరకూ 25 శాతం బస్సులు తిరిగినా ఆశించిన స్పందన కనిపించలేదని అధికారులు తెలిపారు. బస్సులపై ఎక్కడా దాడులు జరగలేదని వెల్లడించారు. బంద్‌తో వాటిల్లిన నష్టంపై ఆదివారం పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు.

# సనాతనులతో కలిసి తిరగొద్దు..

మైసూరు:
సనాతనులతో కలిసి తిరగొద్దని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సంఘ్ పరివార్‌లతో జాగ్రత్తగా ఉండాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రజలను హెచ్చరించారు. వీరు బీఆర్ అంబేద్కర్‌ను, ఆయన రాసిన రాజ్యాంగాన్ని చారిత్రకంగా వ్యతిరేకించారని చెప్పారు. మైసూరు విశ్వవిద్యాలయం రజతోత్సవాల ప్రారంభం సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఓ సనాతనుడు చెప్పు విసిరాడని, దీనినిబట్టి సనాతనులు, సంప్రదాయ శక్తులు ఇంకా సమాజంలో ఉన్నాయని వెల్లడవుతున్నదని తెలిపారు. ఈ చర్యను దళితులు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఆరెస్సెస్, సంఘ్ పరివార్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గతంలో వ్యతిరేకించాయని, ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సమాజాన్ని అర్థం చేసుకోవడానికి అంబేద్కర్ విజ్ఞానాన్ని సంపాదించారన్నారు. బీజేపీ, సంఘ్ పరివార్ అంబేద్కర్ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.
ఆరెస్సెస్ సభకు హాజరైన అధికారి సస్పెన్షన్
ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాలకు హాజరైన ఓ అధికారిపై కర్ణాటక ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. దీనిపై బీజేపీ స్పందిస్తూ, ఇది హిందూ వ్యతిరేక, వక్ర బుద్ధి గల ఆలోచన ధోరణి అని కాంగ్రెస్‌పై మండిపడింది. రాయ్‌చూర్ జిల్లా, సిర్వార్ తాలూకా పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ కేపీ ఈ నెల 12న ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆరెస్సెస్ యూనిఫాం ధరించి, కర్ర పట్టుకుని కవాతులో పాల్గొన్నారు. దీంతో ఆయనను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. సివిల్ సర్వీస్ ప్రవర్తన నియామవళి ప్రకారం రాజకీయంగా తటస్థ వైఖరి, క్రమశిక్షణ అవసరమని, ఇది ఉల్లంఘించినందుకు ప్రవీణ్ కుమార్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఈ ఆదేశాల్లో పేర్కొంది.
ఆరెస్సెస్‌ను నిషేధించే ప్రతిపాదన లేదు
బెళగావి: కర్ణాటకలో ఆరెస్సెస్‌ను నిషేధించాలన్న ప్రతిపాదనేదీ రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ శనివారం వెల్లడించారు. రాష్ట్రంలో ఏ సంస్థనూ నిషేధించే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఆరెస్సెస్ నమోదు కాని సంస్థ కాబట్టి దాన్ని నిషేధించాలంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీకే హరిప్రసాద్ తదితర నాయకులు చేసిన వ్యాఖ్యలకు తాను జవాబు ఇవ్వలేనని విలేకరులతో మాట్లాడుతూ పాటిల్ చెప్పారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్‌ని నిషేధించే ప్రతిపాదనేదీ ప్రభుత్వం వద్ద లేదని ఆయన చెప్పారు.

# మూడు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ

ఏఎం న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 18 :
'తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శనివారం బీసీ బంద్ విజయవంతమైంది. నగరాలు, పట్టణాలు సహా గ్రామాల్లోనూ సంపూర్ణంగా బంద్ పాటించారు. బంద్‌కు మద్దతుగా నిలిచిన అన్ని రాజకీయ పార్టీలు, కుల, విద్యార్థి, ప్రజా సంఘాలకు కృతజ్ఞతలు' అని ఎంపీ, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య తెలిపారు. బీసీల ఆకాంక్షల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని, ఆ మేరకు పోరుబాటకు రెండు మూడు రోజుల్లో కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు.
హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో శనివారం బీసీ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ వీజీఆర్ నారగోని, కో–చైర్మన్ దాసు సురేశ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని జిల్లాల్లో ప్రజలు బంద్ సంపూర్ణంగా పాటించారని తెలిపారు. 135 బీసీ కులసంఘాలు, ఆర్టీసీ ఉద్యోగులు సహా ప్రతి ఒక్కరూ బీసీ బంద్‌లో పాలుపంచుకున్నారని తెలిపారు. ఈ విజయాన్ని తెలంగాణ సకలజనులకు అంకితం చేస్తున్నామని ప్రకటించారు. బీసీలకు న్యాయమైన వాటా దక్కాలనే బలమైన సంకేతాన్ని ఈ బంద్ ద్వారా పాలకులకు ఇచ్చామని తెలిపారు.
బంద్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వ్యాపారులు, ఇతర అన్నివర్గాల ప్రజలు బీసీల కోసం మద్దతుగా నిలిచారని కొనియాడారు. సమావేశంలో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, భరత్‌కుమార్, కాంకోటి, రామ్‌దేవ్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బర్కత్‌పుర ఆర్టీసీ డిపో ఎదుట బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల కోటాను సాధించే వరకు పోరాటాలను ఆపేది లేదని, రానున్న రోజుల్లో ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సగర సంగం ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమం

### భారీ ర్యాలీ నిర్వహించిన సంఘం...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :




జగద్గిరిగుట్ట సాగర సంగం ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సగర సంగం సగర మహిళా సంఘం సగర యువజన సంఘం వారు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని షిరిడి హిల్స్ కార్యాలయం నుండి జగద్గిరిగుట్ట వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల దుకాణాలను మూసి వేయించారు. అనంతరం జగదీర్ గుట్ట లాస్ట్ బస్సు స్టాప్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అధికార ప్రభుత్వం బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు పరచకపోవడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఆందోళన నిర్వహిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం అధ్యక్షులు నగరాల రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శి వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారి ఎమ్మెస్ భీమయ్య సాగర్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఏపీ రాంసాగర్, వైస్ చైర్మన్ ఎం రాములు సాగర్, స్టీరింగ్ కమిటీ నాయకులు వెంకటస్వామి సాగర్, ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, డి శ్రీరాములు సాగర్, సిహెచ్ శ్రీనివాస్ సాగర్, ఎస్ గంగాధర్ సాగర్, కే వెంకటేష్ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు గౌని కుసుమమ్మ, హేమలతా సాగర్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శేఖర్ సాగర్, ఎం వెంకటకృష్ణ సాగర్, చంద్రమోహన్ సాగర్, శివసాగర్, వెంకటరమణాసాగర్, రాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బందుకు మద్దతు ఇచ్చి,
# ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్

ఏ ఎం న్యూస్, పటాన్ చెరువు:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శనివారం(18/10/2025) జరిగిన బీసీ బంద్ కు మద్దతుగా సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం మండలం, తెల్లాపూర్ సర్కిల్ గద్దర్ చౌక్ నుండి తెల్లాపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్దనుండి గ్రామంలోని కాలనీలలో బిసి నాయకులతో( వివిధ నాయకులు) కలిసి ర్యాలీగా బయలుదేరి మద్దతు ఇచ్చి, ధర్నా నిర్వహించారు తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్. ఈ సందర్భంగా కొల్లూరి భరత్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగిందని అన్నారు రిజర్వేషన్లు బిక్ష కాదు, సామాజిక వాటా అని అన్నారు భారతీయ జనతా పార్టీ నాయకుల కు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ఈ విషయం గురించి ధర్నా చేయాలని అన్నారు రాజకీయ రంగంలో కూడా బీసీలకు 42 శాతం వాటా ఇచ్చే విధంగా అమలు చేయాలని అన్నారు తెల్లాపూర్ మెయిన్ రోడ్ లో నాయకులతో కలిసి, అడ్డంగా బైటాయించి ధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు కొల్లూరి భరత్. ఈ కార్యక్రమంలో సి. పి.రెడ్డి ( తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ), కుమార్ గౌడ్(మాజి సర్పంచ్), సోమిరెడ్డి (మాజీ సర్పంచ్), అరుణ్ గౌడ్( డిసిసి వైస్ ప్రెసిడెంట్), ఐలేష్ యాదవ్(






యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు),బలరాం ముదిరాజ్ (తెల్లాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ), రవీందర్ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు), శ్రీనివాస్,(సీనియర్ నాయకులు), మంత పురం కమలాకర్ ( సోషల్ వర్కర్, సీనియర్ నాయకులు ),రమేష్ యాదవ్( సీనియర్ నాయకులు) జనార్ధన్, ( బీఎస్పీ సమాజ్ పార్టీ అధ్యక్షులు )పి.నర్సింహులు( నీటి సంఘం మాజీ అధ్యక్షులు), బి.రమేష్ యాదవ్( సీనియర్ నాయకులు )పాల్గొన్నారు బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు పరచాలని బ్యానర్ పట్టుకొని కాలనీలలో గట్టిగా నినాదాలు ఇస్తూ ఈ కార్య క్రమం జరిగింది ఈ కార్యక్రమంలో రెండు పడకల సమయం ఫేస్ 1 వాసులు రాంబాబు, తో పాటు లక్ష్మి, పలువురు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో శాంతి ,భద్రత లకు విఘాతం కలగ కుండా కొల్లూరు పోలీస్ స్టేషన్ సి.ఐ. భరత్ పటేల్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పోలీసు భద్రత ను ఏర్పాటు చేశారు.

## అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డితో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి గెలుపే లక్ష్యంగా వెంగళ్ రావు నగర్ డివిజన్ బూత్ అధ్యక్షులు, కోఆర్డి నేటర్లతో శనివారం సమావేశమయ్యారు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ వెంగళరావు నగర్ డివిజన్ అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్య క్రమం లో బిజెపి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జిలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ర్యాలీలో
## వారి పక్కన డివిజన్ యూత్ అధ్యక్షుడు తేజ

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు ప్రకటించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వి. నవీన్ యాదవ్ నామినేషన్ వేసే కార్యక్రమం వేలాది యువకులు, వేలాది మహిళలు, వేలాది కార్యకర్తలు మధ్య యూసుఫ్ గూడా లోని క్యాంప్ కార్యాలయం నుండి షేక్పేట్ ఎమ్మార్వో కార్యాలయం వరకు ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ తేజ పాల్గొన్నారు ర్యాలీ లో నవీన్ యాదవ్ వెంట తేజ పాల్గొన్నారు నవీన్ యాదవ్ కి శాలువాతో ఘనంగా సన్మానించారు తేజ.ఈ కార్యక్రమంలో తేజ టీం లో సభ్యులైన గౌతం, అస్లాఫ్, అబ్బాస్, కార్తీక్ పాల్గొని నవీన్ యాదవ్ జిందాబాద్ అంటూ గట్టిగా అరుస్తూ ప్రతి ఒక్కరిలో జోష్ నింపారు ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ వచ్చేనెల 11 వ తారీకు(నవంబర్ 2025) జరిగే ఉప ఎన్నికల్లో వి. నవీన్ యాదవ్ అత్యంత భారీ మెజార్టీతో గెలిపించే దిశగా నా ప్రయత్నం ఉంటుందని అన్నారు యూత్ ఓటర్లను కలిసి వారికి కాంగ్రెస్ యూత్ ఓటర్లను కలిసి వారికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వారిని ఓటింగ్ లో పాల్గొనాలని కొరతామని అన్నారు.

### దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన
## తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్

ఏ ఎం న్యూస్, పటాన్ చెరువు:



ఈనెల (అక్టోబర్ 2025) 20వ తారీకు సోమవారం జరిగే దీపావళి పండుగ సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం, తెల్లాపూర్ మున్సిపాలిటీ, మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్. దీపావళి పండుగ గురించి కొల్లూరి భరత్ మాట్లాడుతూ చీకటిపై వెలుగు విజయాన్ని సూచించే ఒక ముఖ్యమైన హిందూ పండుగ అని అన్నారు బాణాసంచా కాల్చేటప్పుడు మీ పిల్లల కు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు కాల్చిన తర్వాత ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే అంబులెన్స్ కి ఫోన్ చేయాలని కోరారు చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని దీపావళి పండుగ సంతోషంగా జరుపుకోవాలని తల్లిదండ్రులను కోరారు.

## ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ డివిజన్లో బిసి బంద్ సందర్భంగా ర్యాలీ...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



42% బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చినటువంటి బంద్ పిలుపులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్ల సంయుక్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ కాల్ కు సంపూర్ణ మద్దతును తెలిపారు. జలకన్య సర్కిల్ నుండి ర్యాలీగా బయలుదేరి మహంకాళి నగర్ మీదుగా వివేకానంద నగర్ కాలనీ నుండి స్వామి వివేకానంద సర్కిల్ వద్ద జాతీయ ప్రధాన రహదారిని దిబ్బంధం చేసి అనంతరం 42 శాతం న్యాయమైన బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతూ మీడియాతోఆలూరు నాయకులు మాట్లాడారు.

## దీపావిళి ముందురోజు ధనత్రయోదశి

### బంగారం వెండి కొనుగోళ్లపై ఉత్తరాదిలో నమ్మిక

**న్యూఢిల్లీ,అక్టోబర్:**

ధంతేరస్... దీపావళి పండుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు ధంతేరస్ పర్వదినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్ను ధనత్రయోదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న శనివారం ధంతేరస్ వచ్చింది. ధంతేరస్తోనే దీపావళి పండుగ వేడుకలు మొదలవుతాయి. ఐదు రోజుల పాటు సాగుతాయి. అంతేకాదు.. దీపావళికి ముందు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధన త్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ఇక ధంతేరస్ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్రయోది రోజున కొంచెంకానీ బంగారం, వెండి కొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపారులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్తేరస్' అనువైన రోజగా భావిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధంతేరస్ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావిస్తారు. ధన త్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వంతరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి 50 వేల మెజారిటీ...

### టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయానికి రేపటినుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. నియోజవర్గానికి చెందిన పార్టీ నాయకుడు శివ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి కేపీహెచ్బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శివ చౌదరికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేసి అభివృద్ధి అన్నది లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ రమేష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్ కు తాము కట్టుబడి ఉన్నామన్నారు. బీసీ బంధుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు
## ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుంది...

### బండి రమేష్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ విషయంలో వెనక్కి తగ్గేదే లేదని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం బీసీ సంఘాలు నిర్వహించిన బందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంగా మద్దతు తెలిపిన తెలిసింది.ఈ మేరకు కూకట్పల్లి నియోజకవర్గంలో రమేష్ ఆధ్వర్యంలో మూసాపేట్ లోని మున్సిపల్ కార్యాలయం నుంచి కూకట్పల్లి వై జంక్షన్ వరకు పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి బీసీ సంఘాలు వర్ధిల్లాలి బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ బంద్ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీల సైతం పాల్గొని పూర్తి మద్దతు పలికాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. కేంద్రం తలుచుకుంటే ఈ విషయంలో ఐదు నిమిషాల్లో బిల్లు పాస్ చేయవచ్చని కానీ ఉద్దేశపూర్వకంగానే బిల్లును పక్కన పెట్టిందన్నారు. రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలకు వెళుతుందన్నారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహం ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనంపల్లి అరుష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### ఆశీర్వదించిన జనంపల్లి పురంధర్ రెడ్డి

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :

శేర్లింగంపల్లి కి చెందిన సీనియర్ నాయకులు జనంపల్లి పురేందర్ రెడ్డి మనుమడు జనంపల్లి అరుష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఇటలీ దేశంలో ఘనంగా జరిగాయి. ఆడుతూ పాడుతూ మంచి మనసు విద్యా బుద్ధి మంచి గుణగణాలకు ఉండాలని ఆ భగవంతుడు చిరంజీవి ఆరుష్ కు అష్ట ఐశ్వర్యాలు ఆరోగ్యం ఉద్యోగం కలిగి ఉండాలని ఆ భగవంతుని జనంపల్లి కుటుంబ సభ్యులు పేరు పేరునా ఆరుష్ రెడ్డికి 100 సంవత్సరాలు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజే సారు. తాత జనంపల్లి పురేందర్ రెడ్డి నాయనమ్మ జై సునీత ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.






## అధ్యాపకులపై విసి కక్షపూరిత ధోరణిని మానుకోవాలి

ఏ ఎం న్యూస్ ఓయూ:



ఓయూ అధ్యాపకులకు సి ఎ ఎస్ ప్రమోషన్ల విషయంలో ఓయూ వీసీ ప్రొ. కుమార్ అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరిని అధ్యాపకులు తీవ్రంగా ఖండించారు. శనివారం మధ్యాహ్నం బోజన విరామ సమయంలో ఓయూ కెమిస్ట్రీ విభాగం ఎదుట అధ్యాపకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఔట అధ్యక్షుడు ప్రొ. మనోహర్ మాట్లాడుతూ సిఏఎస్ ప్రమోషన్ల విషయంలో అన్యాయం జరిగిందని భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతున్న తమకు మెమోలు జారీ చేయడం పై ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన తెలుపుతున్న తమపై ఓయూ వీసీ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అన్ని రకాలుగా అర్హులైన వారిని ఇంటర్వ్యూ లో రిజెక్ట్ చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ఓయూ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం సిఏఎస్ ప్రమోషన్ల విషయంలో యూజీసీ నిబంధనలను ప్రకారం 48 మంది అధ్యాపకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర గవర్నర్ వినతి పత్రాలు అందించామని, విసి మాత్రం తమకు సమయం ఇవ్వకుండా ముఖం చాటు వేయడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఔట అధ్యక్షుడు ప్రొ. మనోహర్, ప్రధాన కార్యదర్శి ప్రొ. సురేందర్ రెడ్డి,ప్రొపెసర్స్ నతనియల్, వెంకట దాస్ , రమేష్ , రామకృష్ణ, మాధురి , సుజాత ,చాయ ,అరవింద్ ,శివ కుమార్, శశికళ , అపర్ణ, లోకండే పాల్గొన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై
## బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ విజయవంతం

### పిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్..
### బీసీ సంఘం నాయకులు రామారావు గౌడ్..

ఏ ఎం న్యూస్ ఓయూ:



కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఓయూలోని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ తలపెట్టిన బందులో భాగంగా ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో పలు బీసీ విద్యార్థి సంఘాల నాయకులు టైర్లు కాల్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఎన్ సీ సీ గేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టిన విద్యార్థి సంఘాల నాయకులు ఓయూ ఎన్ సీ సి గేటు వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం ఎన్ సీ సీ గేటు వద్ద టైర్లు కాల్చి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు బీసీ విద్యార్థి సంఘల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడంతో పాటు, బీసీ రిజర్వేషన్ బిల్లును చట్టం చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఒక ఇల్లు కట్టలేదు, ఒక ఇటుక పెట్టలేదు..

### - ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :




రహమత్ నగర్ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజక వర్గం) పరిధిలోని వికలాంగుల కాలని, నందు నగర్, బిజెర్ నగర్, మహాత్మా నగర్ కాలనీలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ తో కలిసి వారికి మద్దతుగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ గారి సతీమణి అయేషా, గ్రేటర్ హైదరాబాద్ సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు వారు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి సునీతమ్మను గెలిపించాలని అభ్యర్థించారు. అభ్యర్థిని మాగంటి సునీత స్థానికులతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది.అని అన్నారు. ఒక ఇల్లు కట్ట లేదు, ఒక ఇటుక పేర్చలేదు అని అన్నారు. ఎం.ఎల్.సి.రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం గద్దెనెక్కిన ఈ రెండు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయింది.అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కృష్ణానగర్ ఎ, బ్లాక్లో ప్రచారం నిర్వహించిన
## ఇంచార్జ్ శ్రావణ్ యాదవ్తో పాటు డి. ప్రేమ్ కుమార్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :

బిజెపి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి గెలుపే లక్షణ గా యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృష్ణా నగర్ ఏ బ్లాక్ లో డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు కృష్ణానగర్ ఇన్చార్జ్, ఖైరతాబాద్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శ్రావణ్ యాదవ్. ఈ కార్యక్రమం బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా జనరల్ సెక్రెటరీ డి. ప్రేమకుమార్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ హోదాల నాయకులు పోలింగ్ బూత్ సాయి నాయకులు పాల్గొన్నారు మహిళా నాయకు రాళ్లు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచారు ఈ సంద ర్భంగా శ్రావణ్ యాదవ్ స్థానికులతో మాట్లాడుతూ వచ్చేనెల నవంబర్ 11 (2025)జరిగే ఉప ఎన్నికలో బిజెపికి ఓటు వేసి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డినీ గెలిపించాలని కోరారు.

